రాజు

విశ్వనాథ సత్యనారాయణ గారు, యం. ఏ.

౧

పూర్వం సుధర్ముడనే రాజు ఉండేవాడు. ఆయన మహాకర్మిష్ఠి. ప్రొద్దున కోడి కుయ్యటంతోనే లేచి ముఖప్రక్షాళనాదికములు చేసికొని యోగబలంచేత ఆకాశమార్గాన్ని వారాణసి కెళ్లి అక్కడ మణికర్ణికా ఘట్టంలో స్నానం చేసి మళ్లీ యింటికి వచ్చి ప్రొద్దుతిరిగేదాకా తపస్సు చేసుకుని పార్థివం చేసి భోంచేసేవాడు. బిల్హణుడు చెప్పినట్లు ఆయన యింటిలోని అవిచ్ఛిన్నాగ్నిహోత్రం నుండి వచ్చే పొగలకి ఊదరపెట్టినట్లయి ఏదో మల్లేనో వున్న కలి మటుమాయమైపోయింది. కావ్యాలు వ్రాస్తూవున్నవాళ్లు ఆయన రాజ్యంలో కలిలేదని చెప్పటమేకాని ఆశబ్దము యొక్క అశ్రవణ వల్లా అస్థితివల్లా తత్పూర్వంలో కలిఅనేదే లేదని.

ఇట్లా ఆరాజు రాజ్యం చేస్తోంటే వర్ణాలూ ఆశ్రమాలూ చక్కగా నడిచినై. వసంతకాలంలో వడగాడ్పులూ లేవు. నడివేసంగిలో వర్షాలూ లేవు. పిచ్చికలు పరిగ ఏరుకు తినైన గాని గుంపులుకట్టి చేలమీదికి దాడివెడల లేదు. ఆరోజుల్లో కాకులు మర్రిపళ్లమీదనే బ్రదికేవి. వడ్లు ఎండబోసుకుంటే నడాన కాకీ కలు గుచ్చుక్కర్లేదు.

ఆసాయమూ ఆసంధ్యమూ అగ్నిహోత్రందగ్గర కూర్చున్న బ్రాహ్మడు క్షత్రియుడి రాజ్యాంగంలోనూ చెయిపెట్టలేదు; శూద్రుడి మేడికోలా లాక్కోలేదు. ఏమగనాలి నవ్వులూ వీధిలో తోరణాలు కట్టలేదు.

వర్షాలకోసం కప్పల్ని ఊరేగించలేదు. గ్రహణాలప్పుడు పళ్యాలల్లో నీళ్లోసి రోకళ్లు నిలపెట్టలేదు. ఆరాజ్యంలో వ్యాజ్యాలు లేవు తీర్పులూ లేవు. ఇట్లా రోజులూ, నెలలూ, సంవత్సరాలూ, యుగాలూ గడచిపోయినై. ఒకరోజున ఆరాజు రాజ్యంలో ఒకక్షత్రియుడు గుర్రాన్ని యెక్కి ఒకకాపు పొలం దున్నుకుంటూంటే అట్లా వెళుతున్నాడు. ఆకాపు ఎడ్లని ఆపి ఆయుద్ధవీరుడివంక చూశాడు. చూసిచూసి తలత్రాళ్లు మేడికోలకు కట్టి క్షత్రియుడిదగ్గరకు వెళ్లి అన్నాడు—"అబ్బాయీ! నీవు చాలారోజులుగా యీగుర్రాన్ని ఎక్కటం ఈకత్తి పుచ్చుకోటం చూస్తున్నాను. నేనెన్నాళ్లని యీదున్నటం. ఇహ యిక్కణ్ణుంచి నువు దున్ను, నేను గుర్రాన్నెక్కుతా — "క్షత్రియుడికి కోపం వచ్చింది. కోపం ఆపుకుని —"నీవు యుద్ధం చెయ్యలేవు. నేను దున్నాలేను. అట్లా చేసినా బాగా కుదరవు. నీవు పోయి దున్నుకో." అన్నాడు.

కాపు—'మహా నువ్వే యుద్ధం చేస్తావు లెద్దూ. అలవాటయితే సరి యెనరు పడితే వారే చేస్తారు.

క్షత్రి—నిజమే. మరి నాఅంత అలవాటు నీకెప్పటికీ కాదు. కనుక ఎవరిపని వారు చేస్తే బాగుంటుంది.

ఈతగాడా తెగిందికాదు. పదమంటే పదమని యిద్దరూ రాజుదగ్గరకు బయలుదేరారు.

రాజుగారు ఆరోజున యెవ్వోవిఘ్నాలు వచ్చి కాశీకి వెళ్లలేదు. దూరంగా వీళ్లిద్దరూ గంటుపెట్టిన మొగాలతో గుండెల్లోనూ కళ్లల్లోనూ రోషాలు పెట్టుకుని వస్తోంటే చూశాడు. చూట్టంతోనే సంగతి తెలిసింది.

ఆయన వాళ్లిద్దరికీ యెదురుంగా పోయి 'అబ్బాయీ! మీతగాదా నాకు తెలుసు. నేను చాలారోజులు రాజ్యం చేశాను. ఇంక నేను అడివికి వెళుతున్నాను. మీతగాదా మీ క్రొత్తరాజుతో చెప్పుకోండి అని వెనక్కి తిరిగి చూడకుండా అడివికి వెళ్లాడు.

౨

ఆయన కొడుకు ధర్ముడు రాజ్యానికి వచ్చాడు. ఈతగాడా ఆయనదగ్గరికి వచ్చింది. ఆయన కేమీ పాలుపోక వేదవేదాంగ పారంగతులూ, నిత్యాగ్నిహోత్రులూ అయిన బ్రాహ్మల్ని పిలిపించి వారికి నివేదించాడు. వారు తపోదృష్టితో చూచి-"అబ్బాయి! అట్లా వీలులేదు. ఎవరిపని వాళ్లు చెయ్యాలిశిందే. మీరు పోట్లాడకూడదు.—"అన్నారు. రాజూ వారిమాటలతో తనకు కూడా దివ్యదృష్టి కలిగి వారన్నట్లే అన్నాడు. వాళ్లు ఎవరిదారిని వారు వెళ్లారు.

ధర్ముడు రాజ్యం చెయ్యటం మొదలుపెట్టాడు. అయనకు రోజూ కాశీవెళటానికి యోగశక్తి చాలక తన రాజధాని తీసికెళ్లి సీప్రానది వొడ్డున కట్టించుకుని అక్కడే స్నానం చెయ్యటం, అగ్నిహోత్రం చేసుకోటం, రాజ్యం పాలించుకోటం మొదలుపెట్టాడు.

ఇట్లాగే మళ్లీ అప్పుడప్పుడు తగాదాలు రావటం మొదలుపెట్టినై. ఆబ్రాహ్మణుల్నే పిలిపించి రాజు వాళ్లచేత తీర్పు చెప్పించుకూ వచ్చాడు. రాజ్యం మొత్తంమీద సుధర్ముడిరాజ్యమల్లేనే నడిచింది. బ్రాహ్మణులకిమట్టుకి అగ్నిహోత్రాలమధ్యా, రాచకార్యాలమధ్యా తిరగట మయ్యింది. ఇట్లా చాలాయేళ్లు గడచినై.

ఒకానొకరోజున నొక బ్రాహ్మడు యూపదారువు తెచ్చుకుందామని కొడుకుని వెంట తీసుకుని అతనికి వేదం చెప్పుకుంటూ పూర్వపుపొలంకాపు దున్నుతున్న పొలంగట్టునే పోతున్నాడు. అప్పటికి ప్రొద్దువాటారుతోంది. కాపు దున్నిదున్ని అలసిపోయినాడు. చెమటపట్టి చెయ్యి మేడికోలమీంచి జారిపోతోంది. కాపు బ్రాహ్మణ్ణి చూశాడు. ఇట్లా అనుకున్నాడు. "ఆబ్రాహ్మడు చూడు ఎంత ఎర్రగా వున్నాడో. నావొళ్లు సూర్యుడి వేడికి నల్లపడ్డది. ఆయన సుఖంగా ఇంట్లో కూర్చుంటోంటే దబ్బపండులా వున్నాడు. దున్నిదున్ని నారెక్కలు విరిగిపోతున్నై. ఇక నేను దున్నలేనబ్బా! ఎల్లకాలం వక్కడుదున్నటం ఎల్లాగేమిటి." అనుకుని ఆయనదగ్గరకు వెళ్లి.

"ఏమండీ! నే నీపొలం చాలానాళ్లుగా దున్నుతున్నాను. ఇంక నాకు శక్తిలేదు. నేను మీకు మళ్లే వేదాలు చదువుతాను. మీ రీపొలం దున్నండి." అన్నాడు. బ్రాహ్మడు నివ్వెఱపోయినాడు. "అబ్బాయి! దానికేమి! నేను ఏదైనా చేస్తాను. నీవైనా, నేనైనా రాజు చెయ్యమన్నదికదా చెయ్యాలి. అతనిదగ్గరకు పోయి ఆసంగతి కనుక్కుందాంరా"అన్నాడు. ఇద్దరూ కదలి రాజాంతఃపురందక్కు నడిచారు. రాజు ధర్మమూర్తి కొల్వుతీర్చికూర్చున్నాడు. ప్రక్కనే ప్రాడ్వివాకులూ కూర్చున్నారు.

ఈ బ్రాహ్మణుడూ, కాపూ వెళ్లారు. బ్రాహ్మణుడు రాజును చూచి-"మేమిందు కొచ్చాము. ఇదీసందర్భం" అన్నాడు. రాజు ప్రాడ్వివాకులవంక తిరిగి చూచాడు. యోగదృష్టి పెడతిరిగిందా అన్నట్లు వారి కళ్లచివరలు చెక్కిళ్లమీదికి వ్రాలినై. ప్రయత్నం మీద దృష్టి భ్రుకుటికి లగించి వారు "అట్లా కాదు. ఎవరిపని వారు చేయవలసినదే"నన్నారు. రాజుకూడా అట్లాగే నన్నాడు. బ్రాహ్మణుడు కాపుని చూశి "సరేనా" అన్నాడు. కాపు అన్నాడు.-"అయ్యా! నాకు న్యాయం జరుగలేదు. ఈయనా బ్రాహ్మడే వారూ బ్రాహ్మలే. అందుచేత వారి తీర్పు ఇక్కడ పనికిరా"దన్నాడు.

రాజు—అట్లా కాదు. వారి తీర్పు తీర్పు మాత్రం; అట్లా చెప్పింది నేనేను. నాబుద్ధికి అంతేతోచింది. ఇంక వెళ్లు. అన్నాడు.

కాపు—మహారాజా! మీ అచ్చమైన బుద్ధి వారిబుద్ధిమూలంగా కలుషితమైంది. మీరు మళ్లీ విచారించాలి—అన్నాడు.

రాజు తటాలున లేచి నిల్చుని "నేను అడివికి వెళ్లేవేళయింది. ఈ సంగతి తరవాత రాజుతో చెప్పుకోండి." అని కిరీటం భుజకీర్తులూ, ఖడ్గం సింహాసనంమీద పెట్టి అడివికి నడచి వెళ్లాడు.

3

ఆయనకొడుకు ధర్మరాజు రాజ్యానికి వచ్చాడు. మళ్లా ఆయనదగ్గరికి ఈ తగాదా వచ్చింది. ఆయనా ప్రాడ్వివాకులని అడిగాడు. వాళ్లు పూర్వపుతీర్పు చెప్పారు. కాపు మళ్లీ ఆపూర్వపు అభ్యంతరం చెప్పాడు. రాజు కాపుని ఒప్పుకోమన్నాడు. కాపు ఒప్పుకోనన్నాడు. రాజు ఖడ్గము చూపించి ఒప్పుకోకతప్పదన్నాడు. కాపు వెళ్లిపోయినాడు. మళ్లీ రోజులు ఇట్లా గడచినై. ప్రతిదానికీ రాజు ఖడ్గం చూపించాలిసివచ్చింది. క్రమంగా రాజ్యంలో వ్యాజ్యాలూ ఎక్కువయినై. రాజుకూడా విసుగు పుట్టి ఎన్నిసార్లని ఖడ్గం చూపిస్తామని ఒక్కొకప్పుడు ఖడ్గాన్ని చూపించటం మానివేశాడు. ఎప్పుడూ రాజు ఖడ్గం చూపించలేదో అప్పుడు రాజు తమవేపు నున్నాడని లోకం మారిపోవటం మొదలెట్టింది.

ఈరాజుకి ముగ్గురుకొడుకు లున్నారు. పెద్దవాడిపేరు సుధర్ముడు; రెండవవాడిపేరు

ధర్మాడు; మూడవవాడిపేరు ధర్మరాజు; తండ్రి పేరూ కొడుకుపేరూ ఒకటేమిటని యితన్ని 'రాజు'అన్నారు.

తన పెద్దకొడుకైన సుధర్మాడు తాత గారల్లే రాజ్యం బాగుచేస్తాడని యీధర్మరాజుకి ఆశ. రోజులు గడుస్తునై న.

రాజుకి కొన్ని తెలిసీ కొన్ని తెలియకుండా రాజ్యంలో మార్పులు జరుగుతునై న. బ్రాహ్మలు కొందరు పొలాలు దున్నుతున్నారు. కాపులు కొందరు వేదాలూ చదువుతున్నారు. క్షత్రియులు యుద్ధాలు మానేరు. వైశ్యులు పేరుమాత్రం మిగిలారు.

వ్యాజ్యాలు, తగాదాలు, పితూరీలు రోజుకురోజు పెరిగిపోయినై. ఎప్పటివప్పుడు లెక్కలు వ్రాయించి వాటి వయినమంతా తాటాకుల్లో నిలవచేయించారు. కొత్త వేవయినా వస్తే రాజు విచారిస్తాడు కాని ప్రాతమోస్తరు తగాదాలయితే ఆతాటాకులు తిరగెయ్యటం. తీర్పు అందులోకిమల్లే చెప్పటం. రాజు కీకష్టం ఎక్కువై యిందుకు కొందర్ని నియమించాడు. వారు తాటాకుల్లో ఒకమోస్తరుగా వుంటే వీరు ఇంకోమోస్తరుగా చెప్పటం మొదలుపెట్టారు. దేశంలో మరి కొంత ధర్మం ఈప్రకారంగా బయలుదేరింది.

రోజుకురోజు పోను రాజుదగ్గరికి విషమ వ్యాజ్యాలు రావటం మొదలు పెట్టినై. రాజు కావ్యాజ్యాలు అర్థంకాలేదు సరికదా అటువంటి వ్యాజ్యాలు వచ్చేందుకు అల్లాంటి పరిస్థితులు ఎట్లా కలిగినయ్యోకూడ తెలియలేదు. చివరకి కనుక్కుంటే తన ధర్మాధికారులు తాటాకుపుస్తకాల వ్యాఖ్యానాలవల్ల అని తేలింది.

రాజు దీర్ఘంగా విచారించాడు. మళ్లి రాజ్యం పూర్వంమోస్తరుగా చెయ్యటం అసంభవం అని తెలిసింది. తన తాతతండ్రులకిమల్లే అడివికి పోదామా అనుకున్నాడు. ఇంతలో రాజుకి పెద్దరుగ్మత వకటి సంభవించి దానితో కొన్నాళ్లు మంచంపట్టి మరికొన్నాళ్లకి గతించాడు. తండ్రికి నిత్యకర్మ చేసిన పదునాలుగు రోజులూ సుధర్మాడిదగ్గరకు రోజుకు వందా, వెయ్యి వ్యాజ్యాలు తయారయినై. ఆయన అన్నీ నిలవచేసి కర్మఅయినతరవాత చూస్తానన్నాడు.

కర్మఅయినతరవాత ఒకరోజున కొలువు తీర్చాడు. మొదటి వ్యాజ్య మిది:

ఒక బ్రాహ్మణస్త్రీ యందు బ్రాహ్మణుడొకడు శూద్రు డొకడు ఇద్దరు కొడుకులను కన్నారు. ఆ బ్రాహ్మడికి ఊరి పౌరోహిత్యం వుంది. ఈ శూద్రుడికి రెండు కరాలు కొండ్ర వుంది. వాళ్లిద్దరూ పౌరోహిత్యం కొండ్రా రెండూ దానికిచ్చి చచ్చిపోయినారు. ఈకుర్రవాళ్లు పెద్దవాళ్లయ్యారు. బ్రాహ్మడికి పుట్టినవాడికి పొలముదున్నుదామని వుంది. శూద్రుడికి పుట్టినవాడికి పౌరోహిత్యం చేద్దామని వుంది. కాని యీశూద్రుడు తనపొలం పుట్రా వదిలిపెట్టనంటాడు.

ఆబ్రాహ్మడు వ్యాజ్యం తెచ్చాడు. వాడికి పొలమూ పౌరోహిత్యమూ ఎల్లా వస్తై అని.

సుధర్ము డీవ్యాజ్యము విని తెల్లపోయి నాడు. చుట్టుపట్లనందరూ 'అయ్యా! ధర్మం చెప్పాలిశింది'అన్నారు. సుధర్ముడు "ఈసంగతి ధర్మానికి అతీతమయిన విషయం. ఈధర్మం నాతరవాతరాజు చెపుతాడు. మానాయన గారు అడివికిపోదామనుకున్నాడు. కాని వెళ్ల లేకపోయినాడు. ఆయనబదులు నేను వెళ్లాలి" అని ధర్మాసనం వదలిపెట్టి అడివికేసి వెళ్లాడు. ఆయనతరువాత ఆయనతమ్ముడు ధర్ముడు రాజ్యానికి వచ్చాడు. ఈవ్యాజ్యము యథా ప్రకారముగా ధర్ముడిదగ్గరకు తీర్పుకి వచ్చింది. ధర్ముడికి దానిలోని ధర్మాధర్మాలు తెలియ లేదు. సరే, రేపు చెపుతానని వాయిదా వేశాడు.

ఆరాత్రి యిట్లా ఆలోచించాడు. "ఇందు ధర్మమేమిటి? వీడిపొలం వాడి కెట్లా వస్తుంది. వాడి పౌరోహిత్యం వీడి కెల్లా వస్తుంది. ఈ బ్రాహ్మడు పొలం దున్నటం ఏమిధర్మం. ఈశూద్రుడికి పౌరోహిత్యం ఎల్లా చెల్లుతుంది. వీళ్లతండ్రులు నిజంగా బ్రాహ్మణశూద్రులేనా? అయితే వీళ్ల కిట్లా విపరీతబుద్ధు లెల్లా కలిగినై. ఒకస్త్రీయందు వీరిద్దరికి సంతాన మేమిటి? వీరిసర్వవృత్తాంతమూ అధర్మమయంగా వుంది. వారి తల్లితండ్రుల యధర్మం అట్లా పెట్టి వీరికి ఆస్తివిభాగం చేద్దామా అంటే వీళ్లు ఎవ ళ్లెవ ళ్లకి పుట్టారో నిర్ణయ మెట్లాగా? సాక్షుల ద్వారా చేద్దామా సాక్షులు నిజము చెప్పదు రని విశ్వాసమెల్లాగా?" అని ఆలోచించి ఆలో చించి ఏమీ తెగక, "ఏసంగతీ నాబుద్ధి నిర్ణ యించలేనప్పుడు నాకు ధర్మము ఇదీ అని గట్టి గా తెలియనప్పుడు నేను రాజ్యం చెయ్యటం ఎందుకు? నేను రాజుగా వుంటానికే తగను. మహాతపశ్శక్తివల్ల ఏమహానుభావునకు నిజం తెలుస్తుందో,ఎవడిబుద్ధి ధర్మనిర్ణయంలో నిస్సం దేహంగా వుంటుందో రాజు వాడు." అని నిర్ణయించుకుని అర్ధరాత్రివేళ లేచి యెవరికి చెప్పకుండ యెక్కడికో లేచి ధర్ముడు వెళ్లి పోయినాడు.

మరునాడు ప్రొద్దున రాజుకోసం అంద రూ వెదికారు. వారం పదిరోజులు తిరిగిన చోటు తిరక్కండా, వెతికినచోటు వెతక్కండా చూశారు. రాజు లేడు సరే; రాజు పోయి నాడంటే పోయినాడనుకుని ఆయన తమ్ముడు 'ధర్మరాజు'ని (అనగా 'రాజు' అన్నవానిని) రాజుగా చేశారు.

'రాజు' రాజవటంతోటే దేశమంతా చక్కగా మారిపోయింది.

ఆవ్యాజ్యం 'రాజు' వద్దకి వచ్చింది. అం దరూ అన్నారు. "అయ్యా! ఈ ధర్మం నిర్ణ యించలేక మీపెద్దన్నగారు అడివికి లేచి పోయినారు. చిన్నన్నగారు ఎవరితో చెప్ప కుండా పరారి అయినాడు, తమరు చెప్పాలి. లేకపోతే దేశంలో ధర్మం వుండదు."అని

రాజు పగలపడి నవ్వాడు. అన్నాడు కదా "ఛీఛీ! ఈ మాత్రానికా! వాడొక

పెద్దన్నా వీడొక దద్దన్నానూ. మీరు నన్నే మొదట రాజునిచేస్తే ఈగోల వుండేదా! ఇదుగో చూడండి. ఈ ధర్మం రెండువిధాలగా వుంది. చూసుకోండి. ఈ బ్రాహ్మడు పొలం చెయ్యటం, ఆశూద్రుడు పౌరోహిత్యం చేయుం చటం. వీడు పొలంచేస్తే వచ్చే ధాన్యమూ అవ్వీ ఆశూద్రుడి కిచ్చెయ్యటం; వీడు పౌరో హిత్యం చేస్తే వచ్చే బియ్యమూ, కాన్లూ ఈ బ్రాహ్మడికి యిచ్చేయ్యటం—ఇది ఒకమోస్త రుతీర్పు. రెండవతీర్పు-ఎట్లాగంటే-వినండి: వీడు సగం పౌరోహిత్యం, వాడు సగం పౌరోహి త్యం—వీడు సగం పొలంవాడు సగం పొలం చేసుకోటం—ఇది తేలిక—"అని—"ఈమా త్రం తేలికపనికి ఇంతహడావడా? దానమ్మకడు పుకాల!" అన్నాడు. సభంతా జయజయధ్వా నాలు చేశారు. వాళ్లిద్దరూ రెండోతీర్పు ప్రకారం నడుచుకుంటామన్నారు.

తరవాత 'రాజు'ఉన్న వ్యాజ్యాలన్నీ సులు వుగా తీర్పులు చెప్పాడు. సూత్రం ఇల్లాగోయి అనిచెప్పి తన ధర్మాధికారులకి అప్పచెప్పాడు. వారూ 'రాజు' చెప్పినట్లు, చేస్తున్నారు. ఎవడు ఎన్ని ఎక్కువవ్యాజ్యాలలో తొందరగా తీర్పులు చెప్పిపంపేస్తే వాడూ మొగాడూ ఆరాజ్యంలో. వాడికి 'రాజు'తత్త్వం బాగా తెలిసినట్లు.

'రాజు'రాజ్యం ఆ దేశంలో ఇల్లా అవ్యా హతంగా సాగుతోంది.

ఎవడైనా ఎప్పుడన్నా రాజుతో "మీ ముత్తాతగారు సుధర్ముడని వుండేవారట. వారి కాలంలో వ్యాజ్యమంటూ లేదట" అని చెపి తే—రాజు—అవి అన్నీ బొల్లిబొల్లిమాట లోయి, మాముత్తాత అనేవాడు అసలులేడు. ప్రపంచమంతా మానాన్నతో మొదలెట్టి వుండాలి. నేనెరిగివున్నప్పటినుంచే ఈప్రపంచ కం అసలు కన్ను తెరిచింది. ఆసంగతి నాకు తెలుసు" అంటాడు. అందరూ వూరుకుంటా రు. వాళ్లూ నిజమే అనుకుంటున్నారు. ఒక రోజున యెవడో కాదంటే. రాజు వాణ్ణి వురి తీయించాడు.

అ న సూ య

జి. జాషువగారు

౧

విజయవిలాసుని వినుతింపఁదలఁచిన జక్కన్న కోరనిమోసాలుదువ్వె
జక్కన్నకవనంబు చక్కనిదనిపల్క పినవీరకవినాల్క వెళ్లఁబెట్టె
పినవీరకవి పల్కు వెలఁదికిఁ బ్రియుఁ డన్న గండపెండారంబు గల్లుమనియె
పెద్దన్న యాంధ్రకవి పితామహుం డన్న రామభూషణుఁ డంబరంబు సూచె
భట్టుమూర్తికిఁ గవిరాజపట్టమీయ-దిట్టి లింగఁడు చేఁపలబుట్ట సూపె
అందఱందఱు మహనీయు లని తలంచి-యొకనమస్కార మర్పించి యూరకొంటి.